ప్రకాశం జిల్లా తేది:18.05.2024

స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ ఏ ఎస్ దినేష్ కుమార్ ఐఏఎస్ గారు మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రైస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ల భద్రతా ఏర్పాట్లను, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు ను శనివారం రాత్రి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శ్రీ ఏ ఎస్ దినేష్ కుమార్ ఐఏఎస్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపీఎస్ గారు కలిసి పరిశీలించారు. ఒంగోలు పార్లమెంట్, **8** అసెంబ్లీసెగ్మెంట్స్ కు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఫ్లడ్ లైట్స్ ఏర్పాటుతో పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూములకు వేసిన సీల్ లను పరిశీలించడంతో పాటు సంబంధిత రిజస్టర్స్ లో జిల్లా కలెక్టర్ గారు మరియు ఎస్పీ గార్లు సంతకం చేశారు.

ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచెల భద్రతతో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయటం జరిగింది. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు మూడంచెల భద్రత కల్పిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్ధవంతముగా విధులు నిర్వర్తించాలని, కళాశాల ప్రవేశ ద్వారం వద్ద విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది కళాశాల లోపలకి వచ్చు ప్రతి ఒక్కరిని తనిఖీ చేయాలని, వారి గుర్తింపు కార్డులను పరిశీలించిన తర్వాత మాత్రమే లోపలికి అనుమతించాలని, పోలీసు ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు.

జిల్లా ఎన్నికల అధికారి వెంట జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి శ్రీలత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

